
అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్, నాయకులు


ఇంకొల్లులో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి గాదె మధుసూదన్‌రెడ్డి


అద్దంకిలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


రైల్వేస్టేషన్ వద్ద అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

- అంబేద్కర్‌కు ఘన నివాళులు
- ఊరూరా ఉత్సాహంగా అంబేద్కర్ జయంతి
- పాల్గొన్న రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా, దళిత సంఘాలు

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

చీరాలటౌన్/వేటపాలెం/చీరాల రూరల్/చీరాల:

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిపౌరుడు కృషిచేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం చీరాలలో ఘనంగా నిర్వహించారు. ముక్కోణం పార్కు సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు నాయకులు, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముక్కోణం పార్కు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలు రూపుమాపి రాజ్యాంగాన్ని సృష్టించి అన్ని వర్గాల సంక్షేమానికి ఆరాధ్యుడిగా నిలిచారన్నారు. ప్రపంచానికి దిక్సూచిలా రాజ్యాంగాన్ని రూపొందించిన ఆయన దేశంలోని అన్ని వర్గాలకు ఆరాధ్య దైవమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గవిని శ్రీను, ఎస్సీసెల్ అధ్యక్షులు వాసిమళ్ల వాసు, పట్టణ అధ్యక్షుడు యాతం మేరిబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలానే మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్‌లతో కలిసి అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

■ వర్ణ వివక్షను ప్రక్షాళన చేసి సమాన హక్కులను అందించి దేశానికి దిశానిర్దేశంగా అంబేద్కర్ మారారని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ముక్కోణం పార్కు సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నివాళులర్పించారు. అలానే మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్, బీజేపీ, ప్రజా సంఘాలు, తదితరులు పూలమాలతో నివాళులర్పించారు.

■ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికి పుచ్చుకోవాలని చీరాల ఆర్డీవో తూమాటి చంద్రశేఖర నాయుడు అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆర్డీవో కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ల్యాండ్స్ అండ్ సర్వే ఇన్‌స్పెక్టర్ జీవీ ముసలయ్య, కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. అలానే తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కుర్రా గోపికృష్ణ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీఆర్వోలు, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

■ చీరాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి రైల్వేస్టేషన్ వద్దగల అంబేడ్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు కరేటి రవికుమార్ రెడ్డి, కే నాగేశ్వరరావు, మిక్కిలి పుల్లయ్య, గౌరవ రమేష్‌బాబు, ఆకొెట్టి పుల్లయ్య నాయుడు, రాజు వెంకటేశ్వర రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయవాదులు చెల్లా సురేష్, బండ్లమూడి విజయ్‌కుమార్, మోపూరు తారకరామారవు, మంకెన అశోక్‌కుమార్, రాజేశ్వరిలు పాల్గొన్నారు.

■ అంబేద్కర్ జయంతి సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ ఎస్‌ఆర్‌అండ్‌పీఎం హైస్కూలు చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పందిళ్లపల్లి గ్రామానికి చెందిన ప్రదీప్ అనే జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్షుడు పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ల గురుప్రసాద్, గ్రంధి నారాయణమూర్తి పాల్గొన్నారు. కేవీపీఎస్, సీఐటీయూ సంయుక్త ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వద్దగల అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

■ వేటపాలెంలో వైఎస్సార్ సీపీ యూత్, ఎస్సీ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశాయిపేట సెంటర్ నుంచి వేటపాలెం గడియార స్తంభం సెంటర్ వరకు మహిళలు, యువకులు వందల మందితో కలసి జై భీం అంటూ నినాదాలు చేస్తు బాణాసంచా కాలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక గడియారస్తంభం సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకుడు బండి కళ్ల నరేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రిగోరీ, చింతా శేషుబాబు, చెగుడి సురేష్, కట్టా జార్జి శ్యామ్యేలు, చింతా హరీష్, ఎస్సీ యూత్ పాల్గొన్నారు.


ఆర్డీవో కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు


చీరాల మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్


వేటపాలెం వైఎస్సార్ సీపీ, ఎస్సీ యూత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ


చీరాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న తహశీల్దార్, సిబ్బంది


సోమవరప్పాడులో అంబేద్కర్‌కు పూలమాలలు వేస్తున్న ప్రజా సంఘాల నాయకులు


అద్దంకి అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రోటరీ సభ్యులు


ఎస్ఎల్ గుడిపాడులో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

అంబేద్కర్ రాజ్యాంగం పటిష్టమైనది..

అద్దంకిరూరల్/మేదరమెట్ల/జే.పంగులూరు/బల్లికురవ/అద్దంకి: అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనమంతరావు అన్నారు. అద్దంకిలోని స్థానిక పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జ్యోతి హనుమంతరావు మాట్లాడుతూ ప్రపంచ మేధావుల్లో ఒకరైన బీఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ఎంతో పటిష్టమైనదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు పానెం నరసింహారెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు జీ. గుప్తా, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఈదా శ్రీనివాసరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు కాకాని రాధకృష్ణమూర్తి, పార్టీ మండల కన్వీనర్లు, కౌన్సిలర్‌లు, వార్డు ఇన్‌చార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అధ్యక్షుడు చప్పిడి వీరయ్య ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రసన్నాంజనేయ నేస్తమా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక భవాని సెంటర్ నుంచి బంగ్లా రోడ్ వరకు ఆటో ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ చక్రవర్తి, వైస్ ప్రెసిడెంట్ దాసరి బుల్లెయ్య తదితరులు పాల్గొన్నారు.

■ దేశం గర్వించదగ్గ నాయకుడు అంబేద్కర్ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక బంగ్లా రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

■ సంతమాగులూరు మండలంలో మక్కెనవారిపాలెంలో సర్పంచ్ దారా సుజాత, గురిజేపల్లిలో సర్పంచ్ దమ్ము వెంకట రమణ, వైస్ ప్రెసిడెంట్ వెంకట రత్నం, డీ. రవీ ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

■ అంబేద్కర్ జయంతి సందర్భంగా కొరిశపాడులో ఎంపీపీ సాధినేని ప్రసన్న కుమారి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేదరమెట్ల సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి దళిత సంఘాల ఆధ్వర్యంలో , యర్రం చినపోలిరెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ చిట్టిబాబు, సోమవరప్పాడులో మాజీ సర్పంచ్ జజ్జర ఆనందరావు ఆధ్వర్యంలో ఈవో లక్ష్మీకాంత్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

■ జే.పంగులూరులో ఎంపీడీవో కే స్వరూపరాణి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, ఈవోఆర్డీ కె సుమంత్, పంచాయితీ రాజ్ ఏఈ హనుమంతురావు, ఏపీవో కె సంతోషం, కార్యదర్శి రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

■ అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మార్పీఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు ప్రత్తిపాటి నాగయ్య మాదిగ, బల్లికురవ మండల శాఖ అధ్యక్షుడు కందుకూరి పేతురు మాదిగ అన్నారు. బల్లికురవ, సుజాతనగర్ కాలనీలో అంబేద్కర్ జయంతి వేడుకలను వేర్వేరుగా నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ పందిరి అంజిబాబు, స్థానిక నేతలు బండారు పార్థసారథి, సురభి రమారావు, ప్రభాకర్, బండి రవి తదితరులు పాల్గొన్నారు.


పంగులూరులో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అధికారులు


సంతమాగులూరులో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

అంబేద్కర్ గొప్ప దార్శనికుడు..

కారంచేడు/మార్టూరు/యద్దనపూడి/చినగంజాం:

బడుగుల ఆశాజ్యోతి బీఆర్ అంబేద్కర్ అని పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గాదె మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఇంకొల్లు మండలంలో ఇంకొల్లు, నాగండ్ల, పావులూరు, కొణికి గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చిన్ని పూర్ణరావు, బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి బండారు ప్రభాకర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కారంచేడులో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఏఎస్ఐ


మార్టూరులో నివాళులర్పిస్తున్న నాయకులు


యద్దనపూడిలో అంబేద్కర్ చిత్రటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

■ యద్దనపూడిలో తహశీల్దారు కాకి రవికుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కృష్ణ సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రావూరి వేణుబాబు, మాజీ జిల్లా కమిటీ సభ్యుడు ఎం రాంబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

■ కారంచేడు పాత పోలీస్టేషన్ సమీపంలోని షెల్టర్ వద్ద బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి స్థానిక ఏఎస్ఐ బీ శేషసాయి నివాళులర్పించారు. స్థానిక చర్చి పాస్టర్ టీవీ స్వామి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మాదిగపల్లికి చెందిన యువకుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో తేళ్ల ఇస్సాకు, తేళ్లపుల్లరాజు, తేళ్ల భాస్కరరావు, దుడ్డు మోషే, యువకులు పాల్గొన్నారు.

■ మార్టూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జంపని వీరయ్య చౌదరి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. స్థానిక గన్నవరం సెంటర్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, నేతాజీ కాలనీకి చెందిన నాయకులు స్థానిక శారదా నికేతన్‌లో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించి విద్యార్థులకు అన్నదానం చేశారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో మార్టూరు యూనిట్ అధ్యక్షుడు కొరిటాల రామారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

■ చినగంజాం అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి, కొల్లా సుబ్బారావు చౌదరి, పాదర్తి ప్రకాష్, మేడికొండ సునీల్, కొండూరి గోవింద్, దార్ల శ్రీనివాసరావు, కవల మరియ దాసు, గుమ్మడి ఉమాశంకరరెడ్డి, అసోది సూరినారాయణ రెడ్డి, మార్కాపురం రామారావు, అమరా శ్రీను, పఠాన్ సుభాని, షేక్ కరీముల్లా, పఠాన్ సైదా, వాటుపల్లి బలరాం, బడుగు రాజు, బొలిమేర మోషే, లింగంగుంట బాలు వర్మ, పాదర్తి దానియేలు తదితరులు పాల్గొన్నారు. అలాగే చినగంజాం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రభాకర్‌రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసమూర్తి అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు.

■ కొత్తపాలెం పంచాయతీ కార్యాలయంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు అసోది బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. కార్యదర్శి బాబురావు పాల్గొన్నారు

■ పర్చూరు బొమ్మల సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లా అంజమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు కఠారి అప్పారావు, నాయకులు కోటా శ్రీనివాసరావు, మల్లా శ్రీనివాసరావు, లంకా శివ దళిత నాయకులు గేరా స్వరాజ్ కుమార్ పాల్గొన్నారు.


పర్చూరు బొమ్మల సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


చినగంజాంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు


కొత్తపాలెంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న బ్రహ్మానందరెడ్డి, పంచాయతీ సిబ్బంది

కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చినగంజాం: మృతి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త కుటుంబానికి నాయకులు ఆర్థిక సాయం అందించారు. చినగంజాం గ్రామంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త బడుగు అంకయ్య గత శుక్రవారం మరణించడంతో మండలం నాయకులు కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. మండల కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో కొల్లా సుబ్బారావు చౌదరి, పాదర్తి ప్రకాష్, మేడికొండ సునీల్, మేడికొండ ప్రసాద్, దార్ల శ్రీనివాసరావు, కొండూరి గోవింద్ ,గుమ్మడి ఉమాశంకరరెడ్డి, అసోది సూరినారాయణ రెడ్డి, మార్కాపురం రామారావు, అమరా శ్రీను, పఠాన్ సుభాని, షేక్ కరీముల్లా, పఠాన్ సైదా, వాటుపల్లి బలరాం, బడుగు రాజు, బొలిమేర మోషే, లింగంగుంట బాలు వర్మ, పాదర్తి దానియేలు తదితరులు పాల్గొన్నారు.

గాదెకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు


మాజీ ఎంపీ మోదుగులను పరామర్శిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి గాదె


మధుసూదనరెడ్డిని సత్కరిస్తున్న ప్రభాకర్, పఠాన్ కాలేషా

మార్టూరు: తమను జిల్లాస్థాయి పదవీ బాధ్యతలకు సిఫార్సు చేసిన పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గాదె మధుసూదన్‌రెడ్డిని సోమవారం ఇంకొల్లు మండలం పావులూరులో ఆయన స్వగృహంలో నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవల మార్టూరు మండల మాజీ కన్వీనర్ పఠాన్ కాలేషావలిని జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడిగాను, ఇంకొల్లు మండల మాజీ కన్వీనర్ బండారు ప్రభాకర్‌ను పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగాను నియమించారు. ఈ సందర్భంగా వారు మండల నాయకులతో కలిసి గాదెను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

పాపిరెడ్డి సంస్మరణ సభలో గాదె

చినగంజాం: స్వాతంత్ర్య యోధుడు మోదుగుల పాపిరెడ్డి సంస్మరణ సభలో పర్చూరు వైఎస్సార్ సీపీ నియోజవకర్గ ఇన్‌చార్జి గాదె మధుసూదన్‌రెడ్డి సోమవారం గుంటూరులో ఇన్నర్‌రింగ్‌రోడ్ హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. పాపిరెడ్డి కుమారుడు మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డిని పరామర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పీ రాంబాబు, సీనియర్ నాయకులు భవనం శ్రీనివాసరెడ్డి, టీ అంకిరెడ్డి, భవనం మల్లికార్జున రెడ్డి, భవనం అంజిరెడ్డి, కొల్లా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రతిష్ఠ మహోత్సవాలు

బల్లికురవ: కలియుగ ప్రత్యక్షదైవం వెంకటేశ్వర స్వామి మందిరం ఏర్పాటుతో చక్రం, నామాలు, శంఖు, పాదాలు, ప్రతిష్ఠ మహోత్సవాలు సోమవారం బల్లికురవలో వైభవంగా నిర్వహించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన వేదపండితులు లక్క వెంకటనాగ అమర్‌కుమార్ బృందంచే ఉదయం 5 గంటల నుంచే పోలేరమ్మ ఆలయంలో విఘ్నేశ్వరుడి పూజ పుణ్యాహవచనం, జలాధివాసంలో ఉంచి విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకం చేశారు. రాత్రికి అద్దంకికి చెందిన చెన్నుపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తపాలెం గ్రామ మహిళలు కోలాట ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకర్షించింది. ఈమహోత్సవానికి ప్రజలు భారీ ఎత్తున హాజరయ్యారు.

ప్రతిష్ఠించిన చక్రం, నామాలు, శంఖు →



అంబేద్కర్‌కు నాయకుల నివాళులు

చినగంజాం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు తాడేపల్లి వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే లేళ్ల అప్పిరెడ్డి, ఎం అరుణ్ కుమార్, బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేరుడు నాగార్జున, పీఏసీ సభ్యులు, మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యేలు టీజేఆర్ సుధాకర్‌బాబు, కైలా అనిల్ కుమార్, ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలెపోగు రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి కొలుసు మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు